Regd No H/NL 18

ఏడుప్రతి 40 పైసలు

శుక్రవారం 17-10-75

మంచి మంచి స్టీలు, రాగి,
ఇత్తడి పాత్రలు మావద్దే
కొనండి.

కాంతి స్టోర్సు
చిన్నబజారు - నెల్లూరు.
Tel: 188,

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 42

మద్రాసులో ఆంధ్రుల అభిమాన
భోజన - వసతి గృహము

హోటల్ నవయుగ

(సవేరా ఎదుట) ఫోను: 76164
1, శివన్ అవెన్యూరోడ్డు, మైలాపూరు
మద్రాసు-600004

సౌకర్యాలలో నవీనత,
రుచులలో నవ్యత మా ప్రత్యేకత

# ఫిబ్రవరిలో పార్లమెంటు ఎన్నికలు?

( మా హైదరాబాదు విలేఖరి )

అత్యవసర పరిస్థితి ఎప్పుడు అంతమవుతుంది అనే ప్రశ్న రాజకీయ వర్గాలలో తరచు వస్తూనేవుంది. సమాధానం ఎవరికి అవసరమయిన దో దానిలో వారే చెప్పుకుంటున్నారు. ప్రధాని ఇందిరాగాంధి చెప్పినప్రకారం అత్యవసరపరిస్థితి అంతం కావడానికి, రాజకీయ సమరస భావం విశ్వతమయిన రాక్షస రూపంగా చిత్రిస్తూ వచ్చారు.

కల్లోలితమయిన రాష్ట్రాలలో నే ప్రజాజీవితంలో మార్పు ప్రస్ఫుటంగా కనపడింది. గుజరాత్, బీహారులలో యీ మార్పు గమనించవచ్చు. ఆంధ్రప్రదేశ్ తో సహా దక్షిణాది రాష్ట్రాలలో యీ అత్యవసర పరిస్థితి ఏర్పడ్డానికి సంబంధంలేదు అని చాలా మందికి తెలియదు; తెలిసినా కొందరు అర్థంకానట్లే వ్యవహరిస్తున్నారు.

శాసనబద్ధమైన సాంఘిక, రాజకీయ జీవితాలు గడిపే సామాన్యజనానికి అత్యవసర పరిస్థితివలన ప్రశాంతత అనుకోనంతగా లభ్యమయింది. మనదుష్ట్రా ప్రపంచం అశాంతితో కల్లోలంగా ఉండాలని, దాని వలన ప్రభుత్వంపై పెత్తనం సాగించి ప్రజల్ని గడుపుకోవాలని అనుకొనేవారికి మాత్రం యీ అత్యవసర పరిస్థితి ఆశాభంగం కలిగించింది. వారే యీ పరిస్థితిని పర పరిస్థితివల్ల సమరస పరిస్థితి బలపడ తమేకాక లాభంకూడా పొందాయి. సటబు లేని ప్రతిపక్షాల కుంటి విమర్శలు అంతర్థానం కావడంచేత ఎన్నో మంచి పనులు అప్రతిహతంగా సాగుతున్నాయి.

మంత్రివర్గంతో అమాంతంగా సాధించిన ప్రశాంత జాతీయ జీవనం ఎన్నాళ్ల నుండో వున్న పరిస్థితిగా చాలామందికి తోచింది. ఎట్లాగయినా పరిస్థితిని తమకు అనుకూలం చేసుకొనేవారిలో ఆందోళన హెచ్చయింది.

ఎన్నో యుగాలుగా వారికి తోచిన ఈ సమయం నిజానికి వందరోజులపైన అయింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి సరిహద్దు సమస్యలు, నర్మదానదీ జలాల వివాదాల పరిష్కారానికి సంసిద్ధతను ప్రకటించాడంటే యీ అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రగతి పథకాన్ని నిష్కంటకం చేసుకోవాలనే కాంక్ష కదా! అందుకని అత్యవసర పరిస్థితిని దూషిస్తూ, విమర్శించేవారు ఆందోళనలు రావాలనేవారు, వాటిని ప్రారంభించే వాతావరణం లేదనిఏడ్చేవారుగానే మిగిలారు.

కాని కేంద్రనాయకులుకూడా యీ పరిస్థితి యథాతథంగా ఉండాలను కోవడం లేదు. అట్లా ఉండడంకూడా సంభవం కాదు. కాని గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెసు వాగ్దానం చేసిన సంస్కరణలు సాధ్యమయినంత త్వరగా పూర్తి చేసి, ఆర్థిక స్వాతంత్ర్యానికి సుస్థిరతను చేకూర్చాక ఈ అత్యవసర పరిస్థితిని తొలగిస్తారు. ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యకలాపాలు మళ్ళీ ప్రారంభం కాకుండా వుండే రాజకీయ వాతావరణం ఏర్పాటు కావడంతో ఈ పరిస్థితి తొలగుతుంది. దీనికి కాలపరిమితి అని వుండదు కదా!

ఢిల్లీనుండి వినవస్తున్న వార్తలు ప్రకారం నవంబరులో కొంత మార్పుజరిగే అవకాశాలున్నాయి. కొన్ని సడలింపులు సంభవించవచ్చు. ఈ లోగా సుప్రీంకోర్టు తీర్పుకూడా రావచ్చు. ఆ తర్వాత ఆర్థిక నేరాలకు సంబంధించిన శిక్షలను విశదీకరించే శాసనాలు ప్రకటన రావచ్చు. పార్లమెంటు సమావేశాలకూడా నవంబరులో రావచ్చుట. తర్వాత ఫిబ్రవరి ప్రాంతంలో పార్లమెంటు ఎన్నికలకు మొదటి మెట్టుగా అత్యవసర పరిస్థితి సడలించడం జరుగుతుందట.

ఈలోగా రాష్ట్రప్రభుత్వాలలో నిలచివున్న ప్రజోపయోగ కార్యాలు పూర్తి చేసుకోవచ్చు. దశాబ్దంగా అసంపూర్తిగా వున్న కార్యక్రమాలలో ఒకటి తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రోత్సాహమివ్వడం. ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డి దీనికి కృషి చేశారు. బ్రహ్మానందచిత్రపురి స్థాపించారు. కాని తర్వాత వచ్చిన ప్రాంతీయ ఉద్యమాలు కారణంగా ఇది పుట్టిలోనే సంధికొట్టింది.

ఈనాడు ప్రముఖ సినిమా పారిశ్రామికుల సహాయంతో నాగేశ్వరరావు, రామారావు రెండు స్టూడియోలు నిర్మిస్తున్నారు. కృష్ణ విజయవాడవద్ద పద్మాలయ స్టూడియోను నిర్మిస్తారు. అందరూ ఏకొన్ముఖంగా ఒకేచోట ఈ స్టూడియోలు కట్టినందువల్ల పెద్దాహిళులయిన చలనచిత్ర నటీనటవర్గానికి, సాంకేతికవర్గానికి చాలా అనుకూలంగా ఉంటుంది. కాని మంచిపని చేయాలనుకున్నా, అంధ్రుల ప్రత్యేకత, అనైక్యత ఎక్కడికి పోతుంది?

ఏదిఏమయినా రాష్ట్రంలో సినిమా పరిశ్రమాభివృద్ధికి సహాయం చేయాల్సిందేనని కంకణం కట్టుకున్న వెంగళరావు మంత్రివర్గం ప్రభుత్వపరంగా ఫిల్ము పరిశ్రమ అభివృద్ధికి కోటి రూపాయలు పెట్టుబడితో ఒక ఆర్థిక సంస్థను ప్రారంభించింది. విజయదశమినాడు ప్రారంభోత్సవం జరిగిందికూడా. తెలుగు చిత్ర పరిశ్రమలో సాలీనా ఐదుకోట్ల రూపాయలు తక్కువ కాని పెట్టుబడితో తీసిన సినిమాలు విడుదల అవుతున్నాయి. అంతకంటె హెచ్చు తప్పు అసంపూర్ణమయిన సినిమాలలో మూలుగుతున్నాయి. అంటే ఏటా పదికోట్ల విలువయిన వాటిన్నాన్ని తెలుగుదేశానికి తరలించడానికి కృషి ప్రారంభమయింది. చల్లగా, నిరాటంకంగా ఇటువంటి కార్యక్రమాల ప్రారంభానికి అత్యవసర పరిస్థితి దోహదమిస్తూంది.

## వాకాడు విన్యాసాలు!



9, 10 తేదులలో వాకాడులో జరిగిన నెల్లూరు వరోరా సందర్భంలో మా కెమెరా మెజాను ఆకర్షించిన రెండు సన్నివేశాలు - పైచిత్రం: ముఖ్యమంత్రి వెంగళరావుకు చిన్నదండవేసి వినమ్రంగా పెద్దదణ్ణం పెడుతున్నాడు ఆనం సంజీవరెడ్డి - అడిమేన్‌దాసణా అన్నట్లు! క్రింది చిత్రం: ముఖ్యమంత్రిగారి సన్నిధి జనార్ధనరెడ్డిని కథాకళి నృత్యభంగిమలో నిలిపినట్లుంది! జిల్లారాజకీయాలలో సంజీవరెడ్డి-జనార్ధనరెడ్డి అపూర్వ సహోదరులుగదా!



## కోట స్వాగతాలు




9 తేది కోట సంగీత నృత్య కళాశాల ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్ర్యాదులకు స్వాగతం చెప్తున్న గల్లా రెడ్డి చంద్రశేఖర రెడ్డి. వెంగళరావుగారితోటి మంత్రి ఆనం వెంకటరెడ్డికూడా ఆసీనులై వున్నారు.

దీపావళికి
ఎన్నో రకాల
టపాసులు
మంచి సరుకు
సరసమైన ధరలు

కొనండి - కాల్చండి -
కాల్పించండి!

—పినాకిని కుటుంబం.





వాకాడులో జరిగిన నెల్లూరు 'నరోరా' ప్రారంభ దృశ్యాలు ఎడమవైపు పతాకోత్సవంవద్ద: జి. కాం. అధ్యక్షుడు ఆనం భక్తవత్సలరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, గుంటూరు జి. కాం. అధ్యక్షుడు చింతలు, కేంద్రమంత్రి కొత్త రఘురామయ్య, ముఖ్యమంత్రి వెంగళరావు, వి. వి. రాజు, గుంటూరుజిల్లా ఎం. ఎల్. ఎ. ఎడ్లపాటి వెంకటరావు, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమాచనేని వెంకటనారాయణ, ఎం. పి. కామాక్షయ్య, పి. సి. సి. సెక్రెటరీ వెంకటరామయ్య, ఎం. పి. పెండెకంటి వెంకటసుబ్బయ్య, ఎం. పి. జనార్దనరెడ్డి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి. కుడివైపుచిత్రం- ఇందిరాగాంధీ, గాంధీ, వెంగళరావు చిత్రాలనిపిన నాయకులు.

## ఈ చెవితో విన్నది ఆ చెవితో వదలకపోతే

# నెల్లూరు 'నరోరా'

# కాంగ్రెస్ వాదులకు మంచి శిక్షణ శిబిరమే!

జిల్లాకాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరం-అంటూనే గబుక్కున నవ్వొస్తే అందుకెవర్నీ తప్పుబట్టలేం కానీ, మొన్న 9, 10 తేదుల్లో వాకాడులో నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్వర్యంలో జరిగిన 'నరోరా'

మా విలేఖరి

మటుకు పకడ్బందీగానే ఉంటింది. చలువ పందిళ్లను మరిపించే బ్రహ్మాండమైన షామియానా పందిళ్ళు వేయడం, రంగు రంగుల పూలతోరణాలతో కంటికింపుగా అలంకరించడం, ఏ.ఐ.సి.సి. యా అనిపించేట్టు హుందాగా వేదిక తయారు చేయడం, రెండునిలువెత్తుల ఇందిరాగాంధీ, గాంధీ, వెంగళరావుల త్రైవర్ణ చిత్రాలు ఏర్పాటు చేయడం- ఇవన్నీ ఒక ఎత్తయితే, కాంగ్రెసు వాదులనబడేవార్ని అ పెన్నస్లో నిలేసి పతాక వందనాదులు చేయించడం, రెండురోజులపాటు నేలమీద కూలేసి సైద్ధాంతికోపన్యాసాలు చెవుల్లో రంగరించి పోయడం, అంతటితోనైనా వదలకుండా కాగితాలు పెన్నులు చేతికిచ్చి వ్రాసుకోమనడం- ఇవన్నీ ఒకెత్తు. మొదటిది వాకాడు వారికి వెన్నతోబెట్టిన విద్యలే అయినా, రెండవది మన కాంగ్రెసు జనాలకు కొత్తగా అలవాటు కానిపన్లు!

ఈ 'నరోరా' రథానికి పతాకధిపత్యం ఆనం భక్తవత్సలరెడ్డి అయితే, నడిపిన వాడు జనార్దనరెడ్డి, నడిపించినవాడు ఆనం సంజీవరెడ్డి. మెరిసి పోటరైన కార్యకర్తలంతా అనమీయులే అయ్యారు. కార్యకర్తల మాటటుంచండి - కడకు జి. కాం. కార్యవర్గంలోని అనమేతరులుకూడా గైరుహాజరయ్యారు. అందరినీ పేరుపేరునా పిలిదారు; ప్రాదేశు పద్మక్కకూడా పిలిదారు. రాకుంటే ఎవరేం చేయగలరు? ఇదీ మన కాంగ్రెసు వాదుల క్రమశిక్షణ!

తొలిరోజు ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, కేంద్రమంత్రి కొత్తరఘురామయ్య, రాష్ట్రమంత్రి ఆనం వెంకటరెడ్డి, పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు వి. వి. రాజు, ఎం. పి. పెండేకంటి వెంకటసుబ్బయ్య, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి టి. వెంకటరత్నం వగైరా అతిరథమహారథులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెసధ్యక్షుడు వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షించారు. రెండవరోజు కేంద్ర మంత్రి కె. వి. రఘునాథరెడ్డి, రాష్ట్రమంత్రి మహేంద్రనాథ్

-తరువాయి 5 వ పేజీలో

# నావలె బ్రతకకండి!

## -అన్నాడట శ్రీనాథుడు

"ఏమో వ్రాయాలనుకొన్నాడు, వ్రాయలేక పోయాడు" -ఇదీ శ్రీనాథుణ్ణిగూర్చి డాక్టర్ దేవళ్ళ చిన్నికృష్ణయ్య అంచనా.

"ఏమో చెప్పాలనుకొన్నాడు, చెప్పలేక పోయాడు"- ఇదీ చిన్నికృష్ణయ్య వ్యాసంగంమీద సదస్యుల అంచనా!

వర్తమాన సమాజం 5 తేది బోడాహాల్లో జరిపిన శ్రీనాథజయంతిలో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి తెలుగు లెక్చరరు డాక్టర్

### శ్రీనాథజయంతి

దేవళ్ళ చిన్నికృష్ణయ్య ఉపన్యసించింది, శ్రీ వై. బి. రెడ్డి సన్మానం స్వీకరించారు. ఇందుకూరుపేట తెలుగు ఉపాధ్యాయుడు శ్రీ వక్కపల్లి మల్లినాథశర్మ సభను అధ్యక్షించారు

శ్రీనాథునిమతం, వ్యక్తిత్వం, కవిత్వాల మీద చిన్నికృష్ణయ్య కొన్ని ప్రతిపాదనలు చేశారు. ప్రధానంగా, కవిస్తుతులనాధారం చేసుకొని, ఆయన వ్యక్తిత్వాన్ని సాక్షాత్కరింపచేయడానికి ప్రయత్నించారు. కాని చిన్నికృష్ణయ్యగారి చిన్ని అద్దంముక్కలో శ్రీనాథకవిసార్వభౌముని విరాట్ స్వరూపం ఇమడలేదు; ఈయన గీతరాయికి ఆయన అందలేదు!

శ్రీనాథుణ్ణి గ్రేట్‌పొయట్ (మహాకవి) గానూ, పెద్దనను గుడ్‌పొయట్ (సత్కవి) గానూ చిన్నికృష్ణయ్య వర్గీకరించారు. ఈ వర్గీకరణైతే బాగుందికాని, వెంటనే 'మను చరిత్రవంటి కావ్యం శ్రీనాథుడు వ్రాయలేక పోయాడ'నడం స్వ్యాఘాతమని పిస్తుందికదా?

"నైషధం తర్వాత శ్రీనాథుని సాహిత్యం స్వచ్ఛందంగా మారిపోయింది ఆ తర్వాత శైలి, వ్యక్తిత్వంకూడా మారిపోయాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత, అసూయాపరులు తయారయ్యారు. అందువల్ల కుకవి నిందచేయాల్సి వచ్చింది. భీమేశ్వర పురాణంలో మాత్రమే కుకవి నింద కనిపిస్తుంది. అది ఆనాడు శ్రీనాథునికి వున్న వ్యతిరేకతను తెల్పుతుంది.

"భీమఖండం తర్వాత, కాశీఖండం కాలానికి మార్పువచ్చింది. అరచిన కాకులు వెళ్లిపోయాయి; స్థైర్యం ఏర్పడింది. రాజమహేంద్రవరందాకా కీర్తి వ్యాపించివుంది. విజిగీషుగా మారిపోవాలనే ఇచ్ఛకల్గింది.

"హరవిలాసం నాటికి అభిప్రాయాలు మారిపోయాయి. పాండిత్యం కవిత్వమా? అనుకొన్నాడు."

-ఈ ప్రతిపాదనలను చిన్నికృష్ణయ్యగారు మరింత సోపపత్తికంగా వివరించి వుంటే బాగుండేది.

"ఎంతటి పండితుడైనా 'నామతం' అంటూ వ్రాస్తే సంఘం గౌరవించదు.

—తరువాయి 7వ పేజీలో


# చెప్పండి చూద్దాం?

భారతదేశం వెనుకబడిన దేశం అని మనం అంటున్నాముకదా. మరి మనదేశంలో తయారైన చిత్రాలు ఇతర దేశాలలో మన్నన పొందుతున్నాయా ఎక్కడెక్కడ మనచిత్రాలకు అంతర్జాతీయస్థాయి ఉత్సవాలలో మన్ననలు వచ్చాయో చెప్పండి చూద్దాం.

మీరే చెప్పండి మాకు జ్ఞాపకంలేదు.

ఎప్పటికప్పుడే మర్చిపోతుంటే ఎలాస్వామీ!

కెనస్, శాన్‌ఫ్రాన్సిస్కో, మనిలా, వ్యాంకోవర్, స్ట్రాట్‌ఫోర్డ్, ఒంటారియో, వెనిస్ ఇంకా ఇంకా.........................ఎన్నో చోట్ల.

ఆ మర్యాద ఆ గౌరవం మనం ఇకముందుకూడా నిలబెట్టుకోవాలి. ప్రశంసలు అన్నీ వెనుకబడినదేశంకదా అని దయదలచి ఎవరోఇచ్చినవికావు. మన ప్రతిభచేతా సామర్థ్యంచేతా మనం గెల్చుకొన్నవే.

మన రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధిసంస్థ ఏర్పడబోతున్నది. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ఇది ఒక చరిత్రాత్మకమైన, అపూర్వసంఘటన.

## ఈ సంస్థ ఏమిచేస్తుంది?

★★ చలనచిత్రాల వుత్పత్తికై స్టూడియోలు, లేబొరేటరీలు, థియేటర్లు, రంగస్థలాలకు ఋణాలు ఇస్తుంది.

★★ అత్యంత ఆధునిక పద్ధతులలో చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధిపరచేందుకు సాంకేతిక, సాంఘిక సౌకర్యాలు కలిగిస్తుంది.

★★ సినిమటోగ్రాఫ్ వ్యాపార రంగంలో తత్సంబంధమైన వివిధరకాల సామాగ్రి వ్యాపారం కొనసాగిస్తుంది. చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన ముడిఫిల్ము, రసాయన పదార్థాలు, మేగ్నటిక్ టేపులు, ఫోటోగ్రాఫులు మున్నగువాటి దిగుమతులకు ఏర్పాటుచేస్తుంది.

సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIPR No 25/75.76, Letter No 746/C3/Advt C3/75/ Dt. 25-9-75

# ఎడగారుకు దొంగనంబరును తలదన్నే రకం వచ్చింది!

మన వ్యవసాయశాఖవారు మరో రెండు కొత్త వరిరకాలను కొద్ది రైతుల పొలాల్లోనే పరీక్షకు పెట్టారు. అవి రెండూ ఎడగారు సీజనుకు 'బ్రహ్మాండం' అని తేలింది. తక్కినరెండు అదునుల్లో ఎటువంటి ఫలితాలనిస్తాయో చూడవలసివుంది.

ఐ. ఇ. టి. 2508 అనేది ఒకరకం; దొంగనంబరు స్థానాన్ని భర్తీచేయాలని, లేదా ఆ స్థానాన్ని యిది ఆక్రమిస్తుందని వ్యవసాయశాఖాధికార్లే కాదు, స్వయంగా సాగుచేసి ఫలితాలను పొందిన రైతులు కూడా చెప్తున్నారు. రెండవరకం—పూసా

### రైతులోకం

33: సువాసనకలిగిన నాజూకు రకం. ఈ రకం దేశస్థానాన్ని ఆక్రమించడంలేదుగాని, విదేశీ ఎగుమతికి గిరాకీవుండే రకమని చెప్తున్నారు.

ఐ. ఇ. టి. 2508 మన రాజేంద్రనగర్‌లో తయారైన రకం. ఐ. ఆర్. 8—లాకిసెల్ అనే బెంగాలీ వరిరకం సంకరంతో జన్మఎత్తినరకం యిది. దొంగనంబరుకంటె అధికదిగుబడి, నాణ్యతగల రకంగా యిప్పటికి రుజువైంది. బెంగాల్ వరి అంశ వుండిరావట్టి, చలికికూడా తట్టుకోగలుగుతుందని చెప్తున్నారు. ఇక తేలవలసిన అంశం. ఈరకం విత్తనోత్పత్తి గరికపాడు, అమరావతి ప్రదర్శన క్షేత్రాల్లో జరిగింది. మన డి. డి. ఎ. కోటేశ్వరరావుగారు పట్టుబట్టి గత సంవత్సరం ముంగారులు

> **వచ్చేవారం**
>
> నాణ్యత. సువాసన. అధిక దిగుబడిగుణాలు కలిగి, తక్కువరోజులకు వచ్చే మరో కొత్తరకం వరి
>
> **పూసా 33**

అదును అదనుగా నాగమాంబాపురం, కొప్పూరు, ఇనకుర్తిపేటలో వేయించారట; ఎకరాకు 2½ పుట్లచొప్పున పండించారు. వారుచెప్పిన ఒక్కోచోట ఎంత విస్తీర్ణంలో వేయించారో తెలియదు. ఈ స్రావు ఎడగారుకు దాదాపు 200 ఎకరాలు వేయించారు. దిగుబడి 110 రోజులకు కోతకు రావడం దీని విశిష్టత.

పూసా 33 – [illegible] ప్రసిద్ధమైన బసుమతి, అధికదిగుబడికి పేరుగన్న రత్న సంకరంతో తయారైన రకం. ఢిల్లీలోని జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలో తయారైంది.

## ఐ. ఇ. టి. 2508

5 తేది ఐ. ఇ. టి 2508 పైరును పొలం మీద చూడడము, రైతుల అనుభవాలు వినడము సంభవించింది.

దామరమడుగులో శ్రీ కొండా గోపాలరెడ్డి, రేబాలలో శ్రీ యర్రంరెడ్డి వెంకరెడ్డి పొలాల్లో కోతకు సిద్ధంగావుండిన 2508 పైరును చూడాము. బుచ్చి సమితి ఆఫీసులో కొందరు రైతుల అనుభవాలు విన్నాము. ఒక్కో రైతు సాగు వివరాలు, అనుభవాలు వివరిస్తాను.

శ్రీ కొండా గోపాలరెడ్డి (నెల్లూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంటు – దామరమడుగు రైతు) 2508 – 1 ఎకరా 5 సెంట్లలో వేశాడు జూన్ 20 తేది నారుపోశాడు, జులై 15 తేది నాటాడు. అక్టోబరు 5 తేది నాటికి కోతకు పక్వంలో వుండింది.

దుక్కిలో 40 కిలోల జి.క్ సల్ఫేట్ వేశాడు. కాంప్లెక్సు ఏమీ వేయలేదు. నాటిన పదవరోజు 28:28 ఒక బస్తా వేశాడు; తర్వాత పది పదిహేనురోజుల కొకసారి మొత్తం మూడు బస్తాల యూరియా వేశాడు. తెగు నేది రాలేదు; మందు కొట్టవలసిన అవసరం కలగలేదు. అయితే దుక్కిలో 'మేటిక్' అనే కలుపు నిరోధకపు మందు ఒక లీటర్ స్ప్రే చేశాడట; దాని ఖరీదు యాభైరూపాయలు. దానివల్ల కలుపు మొలవడే లేకుండాపోయిందని, పైరు నాటింది మొదలు పిల్లలు స్వేచ్ఛగా పిగిలాయని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

, , ,

రేబాలలో శ్రీ యరంరెడ్డి వెంకురెడ్డి 40 సెంట్ల నేలలో 2508 సాగుచేసి వుండినాడు. ఆ రాత్రి కురిసిన వర్షానికి పైరు పడిపోయిందట. దామరమడుగు పైరుకంటే చాల బాగుండినది; పొలంమీద వడ్లుపరచి నట్లే వుండింది!

దుక్కిలో కాంప్లెక్స్ వేయలేదు; 10 కిలోలు జింక్ సల్ఫేట్‌మాత్రం వేశాడు. జూన్ 15 తేది నారపోసి, జులై 8 తేది నాటాడు. నాటిన 10 రోజుల తర్వాత 17:17:17 ఒక బస్తా, ఆ తర్వాత 10 రోజులకు 20:20 ఒకబస్తా, కరకుమీద ఒకే సారి ఒక బస్తా యూరియా వేశాడు. ఇది అరఎకరానేల; అందులో 2508 నలభై సెంట్లలోను, ఐ. ఇ. టి. 1444 అనే మరో కొత్తరకం 10 సెంట్లలోను వేసివుండినాడు. ఎరువులు మొత్తం అరఎకరాకు కలిపి వేసినది.

5-10-75 నాటికి ఈ పైరూ కోతకు తయారుగా వుండినది. 40 సెంట్లలోని ఈ పైరు 1150 కిలోలు, సుమారు 1 పుట్టి 7 తూములు పండింది. అంటే ఎకరాకు 3 పుట్ల 7 తూముల పంట అన్నమాట.

ఇక్కడ ఇంకో రైతువల్ల ఇంకో విశేషం వెల్లడైంది. తిరుమూరు సుబ్బారెడ్డి అనే మరో రేబాల రైతు దొంగనంబరు, 2508 ఎనిమిదేసి సెంట్ల నేలలో ప్రక్క ప్రక్కనే వేశాడట. 14:28:14 కాంప్లెక్సు 5 కిలోలు, యూరియా 4 కిలోల వంతున వేశాడట. 2508–4 తూములు, దొంగనంబరు 2 తూములు పండాయట. అంటే ఎక్కువగాకుండా దొంగనంబరుతో సమానంగా ఎరువులు వేసినా రెండింతలు పండించవనేది తేలుతుంది. ఆ రైతుచెప్పిన విషయమే ఇది.

. . .

తర్వాత బుచ్చి పంచాయితి సమితి కార్యాలయంలో కొందరు రైతులను కలుసుకున్నాము. అందరూయువకులు, అక్షరాలా అభ్యుదయ కర్షకులు; కొత్తరకాల మంచి చెడులను గుడ్డిగా అనుసరించడమో, చెప్పడమో కాకుండా నిశితంగా పరిశీలించి నిగ్గు తేల్చే యువకులు.

శ్రీ పెళ్ళకూరు పెంచలరెడ్డి అధిక దిగుబడిరకాల అంతుతేల్చుకునే యువకర్షకుడట; సర్వాపురం, 2508 రెండు ఎకరాలు సాగుచేశాడట. 25–5–75 తేది నారు పోశాడు, 20–6–75 తేది నాటాడు.

—కొరవ 5 వ పేజీలో



దామరమడుగులోని కొండా గోపాలరెడ్డి పొలంలో ఐ. ఇ. టి 2508 పైరుమధ్య—డి. డి. ఏ.-కోటేశ్వరరావు, రైతు గోపాలరెడ్డి, బుచ్చి వ్యవసాయ విస్తరణాధికారి కొండారెడ్డి

HFL-1050

వచ్చింది! క్రొత్తగా విజయ్ 24-24-0

ఇస్తుంది మీకు పుట్లకొలది పంట

మన రాష్ట్రంలోని నేలల్లో భాస్వర లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రాబట్టాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితో పాటు హెచ్చుమోతాదుల్లో భాస్వరపు ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశపెట్టింది.

విజయ్ 24-24-0 యూరియా, అమ్మోనియా భాస్వరాలు కలిగియున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లో ఉంది. భాస్వరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 వరిపైరుకు, తక్కువ కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్నివిధాల తగిన ఎరువు.





విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.

విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.

మీ హితుడు స్నేహితుడు విజయ్

VIJAY MADRAS FERTILIZERS

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మద్రాస్ 600 068



Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.